పిజిఆర్ఎస్‌లో 36 ఫిర్యాదులు..

రాజమండ్రి, డిసెంబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి): తూర్పుగోదావరిజిల్లా పోలీస్ కార్యాలయంలో "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం"(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఎన్. బి.ఎం మురళీకృష్ణ సోమవారం నిర్వహించారు. పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 36 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అర్జీలు అందజేశారు.

ఏసీబీ వలకు చిక్కిన చేప మెట్పల్లిలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్

జగిత్యాల జిల్లా: మెట్పల్లిలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు... పల్లెపు నరేష్ వద్ద మెట్పల్లి డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆఫీసుద్దీన్ డబ్బులు డిమాండ్ చేయగా ... బాధితుని ఫిర్యాదు మేరకు రూ.4500 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు..

నేటి నుంచి ధనుర్మాస మహోత్సవాలు

జగిత్యాల: ధనుర్మాసం ఆధ్యాత్మికంగా ప్రసిద్ధమైనది. సూర్యుడు ధనుస్సురాశిలో సంచరించే పుణ్యకాలమిది. ఈ మాసంలో తెల్లవారు జామునే తీర్థప్రాదాలను ఆచరించి దైవారాధన,ప్రదక్షిణ చేయడం ఆచారం. ఈ నెల 16 నుంచి ధనుర్మాసం ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. జగిత్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాయంలో నేటి నుంచి జనవరి 14 వరకు 30 రోజులపాటు ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ నెల రోజులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో తిరుప్పావై, శ్రీ లక్ష్మీ విష్ణుసహస్రనామ పారాయణం, నాయినాయిగ 16 వ పాశురం, క్షీరాభిషేకం,ముక్కోటి ఏకాదశి, కూడారై, శ్రీగొదారంగనాథ స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు తరలివచ్చి ఉత్సవాలు విజయవంతం చేయాలని వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు తెలిపారు.

ఏబీసీ సమావేశంలో ముఖ్యమంత్రి,మంత్రుల తో కలసి పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: హైదరాబాద్‌లోని అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్ లో బీఎస్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

ఆక్యుప్రెషర్ థెరపీ ట్రీట్మెంట్ ఉచిత క్యాంపు

ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి ఆధ్వర్యంలో స్థానిక వాసవి దేవాలయంలో ఆక్యుప్రెషర్ థెరపీ ట్రీట్మెంట్ (నాచురోపతి) ఉచిత క్యాంపు ఈరోజు జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లింబాద్రి ప్రారంభించారు. ఈరోజు నుండి ఒక వారం రోజులు పాటు డాక్టర్ మహేంద్ర సింగ్ డాక్టర్ గోస్వామి ఆధ్వర్యంలో వారం రోజులపాటు అన్ని కీళ్ల నొప్పులకు ఎక్సర్సైజ్ తో పాటు ఉచిత ట్రీట్మెంట్ అందించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు మరియు కార్యవర్గం పాల్గొన్నారు. సుమారు 200 మంది వరకు ఈరోజు క్యాంపులకు హాజరయ్యారు.

జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం విట్టంపేట గ్రామంలోని శివాలయంలో 16వ వార్షికోత్సవము సందర్భంగా ఈ రొజు ఆ స్వామి ని దర్శనం చేసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణ రావు మరియు బ్లాక్ పట్టణ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,జెట్టి లింగం,కొముల సంతోష్ రెడ్డి,విట్టంపేట మాజీ సర్పంచ్ అర్రెల బొర్రన్న,చిరంజీవి,ప్రకాశరెడ్డి మరియు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయంలో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు.. యాదగిరి నరసింహ స్వామి వారి దివ్య క్షేత్రంలో సోమవారం నుండి 30 రోజుల పాటు ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరిరుతాయని ఆలయ ఈఓ భాస్కరరావు తెలిపారు.

షెడ్యూల్ తెగల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిత్యంతో ఉంది: ఎస్టి కమిషన్ సభ్యులు వదిత్య శంకర్ నాయక్



రాజమండ్రి, కడియం, డిసెంబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో అనంతపురం నుండి శ్రీకాకుళం వరకు 34 షెడ్యూల్ తెగల వారు ఉన్నారని వారి అందరి సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని ఎస్టి కమిషన్ సభ్యులు వదిత్య శంకర్ నాయక్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం రాజమండ్రి రూరల్ కడియం మండలం వేమగిరి పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కేఎన్ జ్యోతి, మండల స్థాయి అధికారులతో కలిసి ఎస్టి కుల పెద్దల తో సమావేశం నిర్వహించి, వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ తెగల ప్రజల సమస్యలు అన్నింటిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, వివాహ వయస్సు నిండిన వారికే వివాహాలు చెయ్యాలని, అప్పుడే వారికీ సమాజంలో, పెద్దలతో ఎలా మెలగాలో అవగాహనా వస్తుందని పేర్కొన్నారు. ఎవరినైనా ప్రశ్నించే హక్కు కలిగి ఉండాలంటే, వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల్ని 20 సంవత్సరాలు వొచ్చే వరకూ చదించడం వల్ల వారిని సమాజంలో గౌరవంగా జీవించగలుగుతారని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం చదువుకోవడానికి ఎన్నో అవకాశాలు కల్పిస్తూ ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలు ప్రయోజకులుగా ఉండాలంటే విద్యా తప్పనిసరి అని,చెడు అలవాట్లు కు,వ్యసనాలకు దూరంగా ఉండటం ముఖ్యం అన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం అధికార యంత్రాంగం ఉందన్నారు. మీ హక్కులు, బాధ్యతలు తెలుసుకుని ఉండాలనీ కోరారు.ఎస్టీ కమిషన్ సభ్యులకు ఈ సందర్భంగా పలు విజ్ఞాపనలు అందజేశారు.

ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి !: ఎమ్మార్వో కు సిపిఎం వినతి



భద్రాచలం, డిసెంబర్ 16 (వాయిస్ టుడే): భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ వెనుక రాజీవ్ నగర్ కాలనీలోని మనుబోతుల చెరువు నందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న 14 కుటుంబాలకు చెందిన ఇండ్లను తొలగించి నిర్మాణం చేపట్టారని, తొలగించిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని ఆనాడు బాధ్యతల్లో ఉన్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్ డి ఓ శివన్నారాయణ రెడ్డి, ఎంఆర్ఓ రామకృష్ణ ఐ.టి. డి.ఏ.ఏ ఈ గోపాల్ లు ఆనాటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య గారి సమక్షంలో చర్చించి ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తయ్యాక మొదటగా మీకే ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు ప్రభుత్వ అధికారులు ఇండ్లు మొత్తం తొలగించి ఆ స్థానంలో డబుల్ బెడ్ రూమ్ఇండ్లు నిర్మించారని, కానీ నిర్వాసితులను ఇండ్లు కేటాయించలేదని నిర్వాసితులు సిపిఎం ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు గత తొమ్మిది సంవత్సరాలుగా అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధమంగా వారికే ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన అధికారులు ఆ హామీని విస్మరించడం సరైంది కాదని అన్నారు. గత తొమ్మిది ఏండ్లుగా అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు నిర్వాసితులు వినతి పత్రాలు అందించడం జరుగుతుందని అయినా వారికి ఇండ్లు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవ వాస్తవాలను విచారించి బాధితులుగా ఉన్న నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు అలవాల రాజా, నిర్వాసితులు బంటు రామకృష్ణ, వెట్టి చిలకమ్మా, కళావతి, సావిత్రి, హిమాంబి, గంగమ్మ, నాగమణి, వీరమ్మ పాల్గొన్నారు.

ఎంసిపిఐ(యూ) ఏఐసిటీయూ నాయకుల ఆందోళన

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం

మిర్యాలగూడ డిసెంబర్ 16, (వాయిస్ టుడే ప్రతినిధి): మిర్యాలగూడ ఎంసిపిఐ(యూ) ఏఐసిటీయూ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఏఐసిటీయూ జిల్లా కార్యదర్శి ధిరవత్ మోహన్ నాయక్, ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు తలవంచిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూ, కార్మికుల సంఖ్యను తగ్గించుతూ లక్షలాది కార్మికులను అసంఘటిత రంగంలోకి నెట్టివేస్తున్నారని చెప్పారు. తదనంతరం వారు అన్నారు, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి పెట్టుబడిదారులకు మేలు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమైంది. తెలంగాణలో కూడా ప్రభుత్వ రంగ పరిశ్రమలు లేనందున అసంఘటిత కార్మికుల సంక్షేమం తీవ్రంగా ప్రభావితమవుతోంది. సమాన పనికి సమాన వేతనం అందించడంతో పాటు అసంఘటిత కార్మికుల కోసం సమగ్ర కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) ఏఐసిటీయూ జిల్లా నాయకులు కిరణ్, భరత్, వీరయ్య, రవీందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫంసి చైర్మన్ గోవర్ధన్‌కు సన్మానం...

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను మొదటిసారిగా వేములకుర్తి గ్రామానికి విచ్చేయగా శాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అంజయ్య, అంకతి భరత్ కుమార్, ద్యావరశెట్టి శివానందం,చౌదాల సంజీవ్,ఆరే రమేష్, రెడ్డవైన అజయ్ కుమార్,సంఘ తిరుపతి, బాసెట్టి హరీష్,చేపూరి రాము తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా పాల ఉట్లు కార్యక్రమం

మక్తల్ డిసెంబర్ 16 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవ, సాయంత్రం స్వామి వారిని హంస వాహనంపై ఆంజనేయ స్వామి దేవాలయం నుండి కోళ్ళటం, డోలు, సన్నాయి వాయిద్యాలతో బ్రాహ్మణుల మంత్రచరణా లతో పల్లకి సేవ పట్టణంలో ఊరేగింపు తో బొడ్రా యికి పూజ నిర్వహించి, అనంతరం రామ్ లీలా మైదానం నందు అంగరంగ వైభవంగా పాలవుట్ల కార్యక్రమం నిర్వహించారు, దాసరి వంశీకులు పోటాపోటీన ఒకరి మీద ఒకరిక్కుతూ మూడవసారి పాలఉట్లను కొట్ట డం జరిగింది, అలాగే జాతర సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాతర ఏర్పాట్లను ఎప్పటిక ప్పుడు అధికారులతో మాట్లాడి ప్రత్యేక శ్రద్ధ వహిం చారు, మున్సిపాలిటీ కమిషనర్ తన సిబ్బందితో జాతరకు వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణం తో పాటు, ఊరికి వెళ్లే రహదారి, హైదరాబాదు రోడ్డు, రాయచూరు రోడ్, మినీ గ్రౌండ్ నందు ఎక్కడ చెత్త పడిన వెంటనే తీయాలని, ప్రతిరోజు ఉదయం సిబ్బంది తెల్లవారుజామున పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది,కరెంటు సిబ్బంది కూడా తన వంతు పాత్ర వహించింది, ముఖ్యంగా సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో ఈ ఓ శ్యాంసుందర్ జోషి, అర్చకులు ప్రాణేష్ చారి, అరవింద చారి, డివిచారి, గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు జి.లక్ష్మారెడ్డి, కొళ్ల వెంకటేష్, రవికుమార్,గణేష్ స్వామి, సీనియర్ నాయకులు, భాజపా నాయకులు బి. కొండయ్య, కర్నె స్వామి,బలరాం రెడ్డి, దేవరింటి నరసింహారెడ్డి, బాల్చేడ్ మల్లికార్జున్, రాజశేఖర్ రెడ్డి, బారస నాయకులు రాజుల అశి రెడ్డి , రాజేష్ గౌడ్, నరసింహ గౌడ్, తెదపా నాయకులు మధుసూదన్ రెడ్డి, పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ విద్యార్థులు ఏబీసీ ఐడీ మ్యాపింగ్ చేసుకోవాలి

ఈ నెల 20వ తేదీ వరకు ఆన్లైన్ వేదికగా అవకాశం.

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రంలోనైనా సంప్రదించండి.

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 16 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో బి.ఎ, బి.కామ్, బీ.ఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ ఏ, బి, సి ఐడి మ్యాపింగ్ ను ఈనెల 20వ తేదీలోపు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం తెలిపారు. విశ్వవిద్యాలయ అధికారుల సూచన మేరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువుతున్న ప్రతి విద్యార్థి తమ యొక్క ఆధార్ కార్డు, అడ్మిషన్ నెంబర్, మొబైల్ నెంబర్ ద్వారా ఆన్లైన్లో ఈ మ్యాపింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. లేని పక్షంలో వారి యొక్క డిగ్రీ సర్టిఫికెట్ వాల్యూ కాదని యూనివర్సిటీ వారు తెలియజేసినట్లు వివరించారు. కావున విద్యార్థులు అందరూ ఈ విషయాన్ని గమనించి ఆన్లైన్లో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. లేదా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రానికి వచ్చినట్లయితే వారి యొక్క ఏ, బి, సి ఐడి మ్యాపింగ్ తమ సిబ్బంది ఆధ్వర్యంలో చేపిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం తెలిపారు.